:: " సుందరకాండ పఠనం " - శ్రీ అన్నమయ్య సంకీర్తన :: 22.03.2021 ::

**01.** పల్లవి : ఎండగాని నీడగాని యేమైనా గాని ।
కొండల రాయడే మా కుల దైవము ॥ ॥ ఎండగాని ॥

**02.** చరణం : తేలుగాని పాముగాని దేవ పట్టయిన గాని ।
గాలిగాని ధూళిగాని కాని యేమైనా ।
కాలకూట విషమైన గ్రక్కున మ్రింగినవాటి ।
నీలవర్ణుడే మా నిజదైవము ॥ ॥ ఎండగాని ॥

**03.** చరణం : చీమగాని దోమగాని చెలది యేమైన గాని ।
గాముగాని నాముగాని కాని యేమైన గాని ।
పాముల నిన్నిడి మ్రింగే బలుతేజిపై నెక్కు ।
ధూమకేతువే మా దొరదైవము ॥ ॥ ఎండగాని ॥

**04.** చరణం : పిల్లిగాని నల్లిగాని పిన్న యెలుకైన గాని ।
కల్లగాని పొల్లగాని కాని యేమైన ।
బల్లిదుడై వెంకటాద్రి పై నున్న యాతడే మ- ।
మ్మెల్ల కాలమును నేలే ఇంటి దైవము ॥ ॥ ఎండగాని ॥

\- - -